క్లుప్తంగా

టిప్పర్ల అడ్డగింత

నేలకొండపల్లి: మండలంలోని కొత్తకొత్తూరు గ్రామం వద్ద ఆదివారం టిప్పర్లను గ్రామస్తులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. మండలంలోని నాచేపల్లి, బైర వునిపల్లి, కొత్తూరు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో మట్టిని టిప్పర్ల ద్వారా తరలిస్తున్నార న్నారు. టిప్పర్లు హెవీ లోడ్‌తో రహదారులు దెబ్బతినటంతో పాటు, ప్రజలకు ఇబ్బంది అవుతుందని, దుమ్ము ధూళి ఇంట్లోకి చేరుతుందని, చిన్న పిల్లలు రోడ్డు దాటేందుకు కష్టంగా ఉందని వాపోయారు. పలుమార్లు చెప్పినప్పటికీ టిప్పర్ల యజమానులు పట్టించుకోకపోవటంతో కొత్తకొత్తూరు–నాచేపల్లి రహదారి పై టిప్పర్లను గంట పాటు నిలిపివేశారు. చివరకు టిప్పర్లు ఈ రహదారి వెంట రానీయమని చెప్పటంతో టిప్పర్లను అక్కడినుంచి పంపించారు.

నృత్య ప్రదర్శనలో ప్రతిభ


ప్రతిభ చాటుకున్న మాన్వి

ఖమ్మంఅర్బన్: హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ఆదివారం భారత్ ఆర్ట్స్ అకాడమీ, ఏబీసీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కూచిపూడి కళా వైభవం మహాబృంద నాట్యం ఆధ్వర్యంలో నిర్వహించిన నృత్యంలో నగరానికి చెందిన చిన్నారి మాన్వి అద్భుత ప్రతిభ కనబరిచింది. గిన్నీస్‌వరల్డ్ రికార్డులో నమోదుకు 7,209 మంది కళాకారులు పాల్గొన్న ప్రదర్శనలో మాన్వి పాల్గొని తన ప్రతిభ చాటుకున్నట్టు నిర్వాహకులు తెలిపారు. నిర్వాహకులు మాన్విని అభినందించి అవార్డును అందించారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

కూసుమంచి/ నేలకొండపల్లి: కూసుమంచి, నేలకొండపల్లి మండలాల్లో ఆదివారం కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాదరెడ్డి పర్యటించి పలువురిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఇటీవల మృతిచెందిన, ప్రమాదాల్లో గాయపడిన బాధిత కుటుంబాలను పరామర్శించారు. వారికి ఆర్థిక సాయం అందించారు. కూసుమంచిలో కొనసాగుతున్న సీతారామా ప్రాజెక్టు కాలువల నిర్మాణాన్ని ఆయన పరిశీలించి అధికారుల ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. కూసుమంచిలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మట్టె గురవయ్య, నాయకులు ఎండీ.హాఫీజుద్దీన్, జొన్నలగడ్డ రవికుమార్, బజ్జూరి వెంకటరెడ్డి, కొమిరెల్లి అలింగ గోవిందరెడ్డి, ఎరబోలు సూర్య నారాయణరెడ్డి, సుధాకర్‌రెడ్డి, జర్పుల శ్రీనివాస్ నాయక్, దరావత్ సురేష్, నేలకొండపల్లిలో సొసైటీ చైర్మన్ గూడవల్లి రాంబ్రహ్మం, ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, నాయకులు కొడాలి గోవిందరావు, రమేష్, భద్రయ్య, వెంకన్న, కొండబాల రాంబాబు, అంజిని, సీతారాములు, మైశా శంకర్, బ్రహ్మం, వెంకన్న, శ్రీనివాసరావు, నరేష్, గోరెంట్ల వెంకటేశ్వరరావు, హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.


ఆర్థికసాయం అందజేస్తున్న ప్రసాద్‌రెడ్డి

నగరంలో సినిమాలు

తిరుమల	సలార్
వినోద	సలార్
సాయిరాం	డుంకీ
ఆదిత్య	సలార్
శ్రీనివాస	సలార్

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	24	బచ్చలికూర	3
వంకాయ	60		10
బెండకాయ	60	పాలకూర	3
పచ్చిమిర్చి	40		20
కాకర	70	చుక్కకూర	3
బీర	60		20
దొండ	70	తోటకూర	3
పొట్లకాయ	46		10
చిక్కుడు	70	గోంగూర	2
గోరుచిక్కుడు	60		10
క్యాబేజీ	20	మెంతికూర	2
క్యాలీఫ్లవర్	36		10
ఆలుగడ్డ	30	కొత్తిమీర	1
చామగడ్డ	56		30
క్యారెట్	46	పుదీన	1
క్యాప్సికం	66		20
ఉల్లిగడ్డ	40	-ఖమ్మం వ్యవసాయం	

వేడుకలకు ముస్తాబు..

- విద్యుద్దీపాలతో చర్చిలు.. అలంకరణలతో ఇళ్లు కళకళ
- అర్ధరాత్రి ప్రారంభమైన ప్రార్థనలు

నేడు క్రిస్మస్


ఖమ్మంరూరల్: ముస్తాబైన కరుణగిరి చర్చి


ఖమ్మంగాంధీచౌక్: గుట్టల బజార్‌లోని సెయింట్ జోసెఫ్ క్యాథడ్రల్ చర్చి

ఖమ్మంగాంధీచౌక్: లోక రక్షకుడు ఏసుక్రీస్తు జన్మదినంగా జరుపుకునే క్రిస్మస్ వేడుకలు ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా క్రైస్తవులు ఆదివారం రాత్రి నుంచి క్రిస్మస్ వేడుకలు ప్రారంభించారు. ఏసుక్రీస్తు పుట్టిన రోజును పురస్కరించుకొని క్రైస్తవులు సాంప్రదాయ పద్ధతుల్లో ఈ వేడుకలను జరుపుకుంటారు. ఇళ్లు, చర్చిలు, ప్రార్థనా మందిరాలను అలంకరించుకొని వేడకలను ప్రారంభించారు. పేదలకు దుస్తుల పంపిణీ, వస్తువుల పంపిణీ వంటి కార్యక్రమాలను చేపట్టారు. మత పెద్దలు క్రీస్తు జననంపై బోధనలు చేస్తున్నారు. ఇందుకోసం క్రైస్తవులు అంతా సిద్ధమై కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. క్రిస్మస్‌ను పురస్కరించుకొని క్రైస్తవులు ఇళ్లను రంగురంగు విద్యుత్ దీపాలతో అలంకరించుకున్నారు. నక్షత్రాలు, క్రిస్మస్ ట్రీలతో అలంకరణలు చేశారు. పిల్లలకు శాంతాక్లాజా దుస్తులు వేసి సంబురాలు చేస్తున్నారు. ఇక చర్చిలు, మందిరాలకు రంగురంగుల విద్యుత్ దీపాలను అలంకరించారు. ఈ దీపాలతో మందిరాలు కళకళలాడుతున్నాయి. క్రైస్తవుల ప్రార్థనల కోసం మందిరాలు, చర్చిల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు శనివారం రాత్రి నుంచి చర్చిల్లో, మందిరాల్లో ఏసు జననంపై ప్రత్యేక గీతాలను ఆలపిస్తున్నారు. పలు చర్చిల్లో సంగీతాలతో గీతాలను ఆలపిస్తున్నారు. సకుటుంబంగా ఆదివారం రాత్రి నుంచి చర్చిలకు వెళ్తున్నారు.

నగరంలో...

నగరంలోని చర్చి కాంపౌండ్‌లో ఉన్న సీఎస్ఐ చర్చిలో, వైరా రోడ్‌లో ఉన్న ఆర్‌సీఎం చర్చిలో, గుట్ల బజార్‌లోని మౌంట్ ఫోర్టు చర్చిలో, ముస్తాఫానగర్, బోనకల్ రోడ్, పార్శీబంధం, ఎన్ఎస్‌టీ రోడ్, సహకార నగర్, రోటరీనగర్, ఇల్లెందు రోడ్, బైపాస్ రోడ్ తదితర ప్రాంతాల్లో ఉన్న చర్చిలు, మందిరాలు క్రైస్తవుల క్రిస్మస్ సంబురాలతో కళకళలాడుతున్నాయి.

కరుణగిరి ముస్తాబు..

ఖమ్మంరూరల్: మండలంలోని నాయుడుపేటలోని కరుణగిరి, పల్లెగూడెం చర్చిలు క్రిస్మస్‌కు ముస్తాబయ్యాయి. కరుణగిరి చర్చిని అలంకరించగా అందులో ప్రార్థనలకు మండలం నుండే కాకుండా ఖమ్మంనగరం ఇతర ప్రాంతాల నుండి క్రైస్తవులు తరలి వస్తారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లను చర్చి నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

50 ఏళ్ల చరిత్ర..

ఖమ్మంఅర్బన్/ రఘునాథపాలెం: నగరంలోని వివిధ ప్రాంతాల్లో, రఘునాథపాలెం మండలంలోని పలు గ్రామాల్లోని చర్చిలు క్రిస్టమస్ వేడుకలకు సర్వం సిద్ధం చేశారు. మండలంలో 50 సంవత్సరాలపైగా చరిత్ర కలిగిన బూడిదంపాడు చర్చి. ఈచర్చి అత్యంత సుందరంగా విద్యుత్ కాంతులతో ముస్తాబైంది. ఆదివారం రాత్రి నుండి ఫాదర్ దామల సురేష్ ఆద్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు, వేడుకలు ప్రారంభమయ్యాయి.

కూసుమంచి: మండలంలోని కూసుమంచి, పాలేరు, నాయకన్‌గూడెం, గట్టుసింగారం, భగవత్ వీడు, రాజుపేట, ఈశ్వరమాధారం, కోక్యాతండా తదితర గ్రామాల్లోని చర్చిలను వేడుకలను పురస్కరించుకుని రంగులు వేసి, విద్యుత్ దీపాలతో అలంకరించారు.

తిరుమలాయపాలెం: క్రిస్మస్ వేడుకలకు మండలంలోని క్రైస్తవ ప్రార్థనాలయాలు సిద్ధం అయ్యాయి. ప్రత్యేకంగా విద్యుత్ దీపాలతో అలంకరించడంతో పాటు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.


ఖమ్మంఅర్బన్/ రఘునాథపాలెం: బూడిదంపాడు చర్చి


కూసుమంచిలో..


తిరుమలాయపాలెంలో సీఎస్ఐ చర్చి ..


ఖమ్మం గుట్టలబజార్‌లోని చర్చిలో ప్రార్థనలు..

తక్షణమే వేతనాలు విడుదల చేయండి

ఖమ్మం సహకారనగర్: ఎయిడెడ్ విద్యాసంస్థలు, కేజీబీవీ, సమగ్ర శిక్ష ఉద్యోగులకు, గురుకులాల్లో పని చేస్తున్న తాత్కాలిక ఉద్యోగులకు నవంబర్ నెల వేతనాలు తక్షణమే విడుదల చేయాలని టీఎస్‌యుటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జివి నాగమల్లేశ్వరరావు, పారుపల్లి నాగేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. క్రిస్మస్ పండుగ సందర్భంలో కూడా వేతనాలు రాకపోవటం వల్ల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. నాలుగు రోజుల క్రితం అధికారులకు వినతిపత్రాలు సమర్పించినా నేటివరకు వేతనాలు విడుదల కాలేదని, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖామంత్రి మల్లు భట్టి విక్రమార్క జోక్యం చేసుకొని తక్షణమే విడుదల చేయాలని కోరారు.

శ్రీనివాస్ మృతి తీరని లోటు

ఖమ్మంమయూరిసెంటర్: డీసీసీబీ డైరెక్టర్ వేముల శ్రీనివాస్ మృతి తీరనిలోటని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీనివాస్ మృతికి సంతాపం తెలిపిన పువ్వాడ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. డీసీసీబీ డైరెక్టర్‌గా, బీఆర్ఎస్ నాయకుడిగా ప్రజలకు, పార్టీకి శ్రీనివాస్ చేసిన సేవలను కొనియాడారు.

హిజాబ్‌పై నిషేధం ఎత్తివేత హర్షణీయం

నేలకొండపల్లి: కర్ణాటక ప్రభుత్వం విద్యాసంస్థల్లో హిజాబ్‌పై నిషేధం ఎత్తివేయాలని నిర్ణయంపై మండల మైనార్టీ సెల్ మండలాధ్యక్షుడు షేక్ ఖాజావియా అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.. గతంలో బీజేపీ ప్రభుత్వం హిజాబ్‌ను రాజకీయం చేయటంతో ముస్లిం విద్యార్థులు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత తీసుకున్న నిర్ణయం వలన విద్యార్థులకు స్వేచ్ఛ లభించిందన్నారు.

ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి


మాట్లాడుతున్న పోటు ప్రసాద్

ఖమ్మంమయూరిసెంటర్: సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని ఈ నెల 26న ఘనంగా నిర్వహించాలని పార్టీ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం ఖమ్మంలోని గిరిప్రసాద్ భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.. 99 ఏళ్ల సుదీర్ఘ కాలంలో కమ్యూనిస్టు పార్టీ బహుముఖ పోరాటాలతో పలు ప్రజా సమస్యలను పరిష్కరించిందని, ఆందోళనలు, ఉద్యమాలతో హక్కులను సాధించిందన్నారు. వాడవాడలా సీపీఐ పతాకాలను ఆవిష్కరించాలని పిలుపునిచ్చారు. 30న ఖమ్మంలో జనసేవాదళ్ కవాతు ఉంటుందని, పెవిలియన్ మైదానం నుంచి ఇందిరా నగర్ వద్ద గల సీపీఐ పైలాన్ వరకు కవాతు సాగుతుందన్నారు. కవాతు అనంతరం జరిగే బహిరంగ సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు తదితరులు పాల్గొంటారన్నారు. సీపీఐ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని కవాతును, బహిరంగ సభను బయప్రదం చేయాలని కోరారు. ఈ నెల 27న జరగనున్న సింగరేణి కార్మిక సంఘం గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీని గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, కార్పొరేటర్ బీజి క్లెమెంట్, జానిమియా, తాటి వెంకటేశ్వరరావు, తోట రామాంజ నేయులు, మేకల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

30న సొసైటీ ఉపాధ్యక్షుడి ఎన్నిక


పైనంపల్లి సొసైటీ కార్యాలయం

నేలకొండపల్లి: మండలంలోని పైనంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఉపాధ్యక్షుడి పదవి కోసం ఎన్నిక జరుగనుంది. ఈ నెల 30న సొసైటీ కార్యాలయంలో ఎన్నికను నిర్వహించేందుకు సహకార అధికారులు ఏర్పాట్లు చేశారు. ఆరు నెలల క్రితం ఉపాధ్యక్షుడుగా ఉన్న యడ్లపల్లి విజయ్‌భాస్కర్ రాజీనామా చేశారు. ఆ ఖాళీని భర్తీ చేసేందుకు అధికారులు నోటిఫికేషన్ విడుదల చేసి, 30న ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సంఘంలో సొసైటీ చైర్మన్‌తో పాటు మొత్తం 13 మంది డైరెక్టర్లు ఉన్నారు. గతంలో ఉన్న రాజకీయాలకు ప్రస్తుత రాజకీయాలు మారటంతో ఎన్నికపై ఉత్కంఠ నెలకొంది.

పాలకవర్గం తీరు వివాదం....

ఉపాధ్యక్షుడిగా ఉన్న విజయ్‌భాస్కర్ రాజీనామా చేయటంతో పాలకవర్గం ఆ భర్తీ ని పూర్తి చేసేందుకు తీర్మానం చేశారు. కె.శ్రీను ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు తీర్మానం చేశారు. కానీ సహకార నిబంధనల బైలా ప్రకారం అధికారుల సమక్షంలో ఎన్నికలు నిర్వహించి ప్రకటించాలి. కానీ పాలకవర్గం ఒక అడుగు ముందుకు వేసి ఏకంగా అభివృద్ధి పనులపై ఉపాధ్యక్షుడు శ్రీను పేరు పెట్టడంతో వివాదంగా మారింది. సొసైటీ గోడౌన్ అక్టోబర్ 1న అప్పటి ఎమ్మెల్యే ఉపేందర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించిన భవనంపై ఉపాధ్యక్షుడు పేరు ఏర్పాటు చేశారు. ఇప్పుడు అదే పదవి కి ఎన్నికలు నిర్వహించటం చర్చంశనీయంగా మారింది. ఈ విషయంపై డీసీవో ను వివరణ కోరగా గ్రామస్తులు ఫిర్యాదు చేస్తే విచారణ నిర్వహించి చర్యలు తీసుకుంటామన్నారు.

చీరల పంపిణీ


చీరలు పంపిణీ చేస్తున్న నాయకులు

ఖమ్మంవన్‌టౌన్: క్రిస్మస్‌ను పురస్కరించుకుని నగరంలోని 31వ డివిజన్‌లో నాయకుడు వల్లెపు ఉపేందర్ ఆధ్వర్యంలో నిరుపేదలకు చీరెల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యుగంధర్, రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరై చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కమర్తపు మురళీ, మిక్కిలినేని మంజులా నరేందర్, రావూరి సైదుబాబు, చావా నారాయణరావు, పోట్ల వీరేందర్, మహ్మద్ ఆశ్రిఫ్, బొమ్మ ఉదయ్ తదితర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు..

ఖమ్మంగాంధీచౌక్: క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని యంగ్ మెన్స్ క్రిస్టియన్ అసోసియేషన్(వైఎంసీఏ) ఆధ్వర్యంలో నగరంలోని చర్చి కాంపౌండ్‌లో ఉన్న పోలియో హోంలో పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు, కార్పొరేటర్ బీజీ క్లెమెంట్, కార్యదర్శి జెట్టి సుధాకర్, ఉపాధ్యక్షుడు శేఖర్ బాబు, శిల్పా జాన్సన్, జోర్దార్, శేఖర్ రాజు, జేపీ సత్యానందం తదితరులు పాల్గొన్నారు.

'గ్రేట్' ఆత్మీయ సమ్మేళనం..


ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని అభినందిస్తున్న గ్రేట్ ప్రతినిధులు

ఖమ్మంగాంధీచౌక్: ప్రభుత్వ రెడ్డి ఉద్యోగుల సంఘం(గ్రేట్) ఆత్మీయ సమ్మేళనం సందడి చేసింది. ఆదివారం ఖమ్మం నగరంలోని ఒక మామిడి తోటలో గ్రేట్ బంధువులు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రేట్ రూపొందించిన 2024 డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిల్లలు, మహిళలకు క్రీడలను నిర్వహించి బహుమతులు అందించారు. సమ్మేళనంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. గ్రేట్ జిల్లా ఫౌండర్ యాచవరపు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, ఎన్ఆర్ఐ ఝాన్సీరెడ్డి, ప్రతినిధులు దగ్గుల మాధవ రెడ్డి, రామసహాయం అజిత్‌కుమార్ రెడ్డి, బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, ఇరుకుళ్ల వెంకట్రామిరెడ్డి, గుర్రాల బలరామిరెడ్డి, ఉయ్యూరు కిషోర్ రెడ్డి పాల్గొన్నారు.

ఎంపీ పార్థసారథి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డికి గ్రేట్ ప్రతినిధులు యాచవరపు శ్రీకాంత్ రెడ్డి, దగ్గుల మాధవ రెడ్డి, రామసహాయం అజిత్ రెడ్డి, బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

కరపత్రాల ఆవిష్కరణ


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సంస్థ సభ్యులు

ఖమ్మం మామిళ్లగూడెం: జీవితం జీవించడానికేనని, ఆత్మహత్యలకు పాల్పడొద్దని ధైర్యంగా ముందుకు సాగాలని ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్, సైకాలజిస్ట్ పరికిపండ్ల అశోక్ కోరారు. ఆదివారం ఖమ్మం బస్‌డిపో ప్రాంగణంలో ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో డిపో మేనేజర్ బాడిక శ్రీనివాస్ అధ్యక్షతన ఆర్టీసీ కార్మికులకు ఏర్పాటు చేసిన ఆత్మహత్యలపై జరిగిన సదస్సులో ఆత్మహత్యలపై అవగాహన కోసం ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఎం శ్రీనివాస్ మాట్లాడుతూ... ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ ఇప్పటి వరకు 28 మందిని కాపాడటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి గద్ద వెంకట్రామయ్య, ఖమ్మం ఈవైఈ బ్యాంక్ ఇన్‌చార్జ్ హరిప్రసాద్, డిపో సీఐ రామిశెట్టి రామయ్య, సూపరింటెండెంట్ జయరాజ్, అంజయ్య, ఆదినారాయణ, నరేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలతోనే అధిక దిగుబడి

కామేపల్లి: రైతులు నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకుని సాగుచేస్తే పంట అధిక దిగుబడి సాధించవచ్చని పింజరమడుగు సర్పంచ్ గుగులోత్ దేవి అన్నారు. ఆదివారం గ్రామంలో గుజ్జర్లపూడి శ్రీనివాసరావు మిర్చి సాగు అధిక దిగుబడి రావడంతో కంపెనీ ప్రతినిధులు మిర్చి క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతును ఘనంగా సత్కరించారు. ఉమాకర్, మౌనిక, హరి, తూము బాబు, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రవీందర్ పాల్గొన్నారు.

వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి


మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

ఖమ్మం మామిళ్లగూడెం: పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు లంకా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆదివారం ఖమ్మం అంబేడ్కర్ భవన ప్రాంగణంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సమయంలో వర్గీకరణ చేస్తానని మాట ఇచ్చి మాట తప్పారని విమర్శించారు. వర్గీకరణకు చట్టబద్ధత కల్పించని పక్షంలో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడిస్తామని హెచ్చరించారు. వెంకన్న, ఎల్‌వీఆర్, వి.వెంకటేశ్వర్లు, నరసింహ, భద్రయ్య, వేణు, శ్రీను, జి.వెంకటేశ్వర్లు, ఆదె భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో జీవితానికి ప్రయోజనం


మాట్లాడుతున్న భిక్షమయ్య

ఖమ్మంగాంధీచౌక్: ఆధ్యాత్మికత ప్రతీ మనిషి జీవితానికి ప్రయోజనం కలిగిస్తుందని తెలుగు రాష్ట్రాల సత్యసాయి ధ్యానమండలి ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు, సత్యసేవక్ గురువు భిక్షమయ్య అన్నారు. సత్యసాయి ధ్యానమండలి రజితోత్సవ కార్యక్రమం ఆదివారం ఖమ్మం నగరంలోని కాల్వొడ్డు ఎఫ్‌సీఐ గోదాం సమీపంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్యం, ఆయుష్షు, ఆనందం పెంపొందించేందుకు ఆధ్యాత్మికత అవసరమన్నారు. మల్లాది శివన్నారాయణ, దమ్మాలపాటి సుధాకర్ రావు, అన్నదాత మణి, అన్నం శ్రీనివాసరావు, ఎల్లయ్య స్వామి, ప్రకృతి ఉమామహేష్, సంపత్ గురువు, ఖమ్మం సంఘం గౌరవ అధ్యక్షులు పెళ్లి శ్రీనివాసరెడ్డి, కిలారు శ్రీనివాసరావు, కొదుమూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సొంతింటి కల సాకారం..


ఎక్స్‌పోను ప్రారంభిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

ఖమ్మంమయూరిసెంటర్: ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రజలు తమ సొంతింటి కలను సాకారం చేసుకునేందుకు క్రెడాయ్ ఆధ్వర్యంలో ప్రాపర్టీషోను ఏర్పాటు చేసినట్లు ఖమ్మం అధ్యక్షుడు బండి జై కిషోర్ అన్నారు. ఖమ్మం క్రెడాయ్ ఆధ్వర్యంలో ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనను ఆల్ ఇండియా క్రెడాయ్ సెక్రటరీ జి.రామిరెడ్డి, తెలంగాణ రాష్ట్ర క్రెడాయ్ అధ్యక్షుడు ప్రేమ్‌సాగర్, కోశాధికారి జగన్‌మోహన్‌లు ప్రారంభించారు. అన్ని స్టాల్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా జై కిషోర్ మాట్లాడుతూ... ఉమ్మడి జిల్లా ప్రజలకు 70 స్టాల్స్‌తో ప్రాపర్టీ షోను రెండు రోజుల పాటు నిర్వహించేలా ఏర్పాట్లు చేశామన్నారు. సొంతింటి కోసం ఎదురు చూస్తున్న ప్రజలు ఈ ప్రదర్శనను సందర్శించి తమ అనుమానాలను నివృత్తి చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో క్రెడాయ్ ఖమ్మం కార్యదర్శి పెద్ది కేశవరావు, కోశాధికారి చెరుకుమల్లి వెంకటేశ్వరరావు, వెజ్జెళ్ల సురేష్, కొప్పు నరేష్, వేములపల్లి నగేష్, కొదుమూరి ఉమేష్, కార్పొరేటర్లు చావా మాధురి నారాయణరావు, కమర్తపు మురళి, రావూరి సైదుబాబు, బ్యాంక్ డీజీఎం, ఏజీఎం, మేనేజర్లు, నిర్మాణ సంఘాల యజమానులు పాల్గొన్నారు.

